# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

గురువారం, 25 జనవరి, 2024 | పేజీలు - 4




# పర్యవేక్షణ లోపమే.. వారికి శాపం

- మారుమూల గ్రామాల్లో విద్యార్థులకు విద్య దూరం...
- 30 మంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు
- ఇరుకు గదుల్లో విద్యా బోధన
- క్షేత్రస్థాయిలో పాఠశాలలపై సంబంధిత ఉన్నతాధికారుల పర్యవేక్షణ కనుమరుగు....?

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ జనవరి 24:

క్షేత్రస్థాయిలో విద్యార్థి, విద్యార్థినీలు విద్యా రంగంలో ముందుకు పోవాలని దృఢ సంకల్పంతో ప్రభుత్వాలు కృషి చేస్తున్నప్పటికీ అందుకు భిన్నంగా అచ్చంపేట నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలలో విద్యార్థులకు విద్యాబోధన దూరమవుతున్న సంబంధిత ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం ఉందని చెప్పవచ్చు....? అచ్చంపేట మండల పరిధిలోని ఘన్పూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఇరుకు గదుల్లో 1వ. నుండి 5వ. తరగతి వరకు ఒకే చోట కూర్చోబెట్టి విద్యాబోధన నేర్పించడం జరుగుతుంది.

2లో..

# అక్రమంగా తరలిస్తున్న గంజాయి స్వాధీనం



వివరాలు 2లో



# తెలుగు భాషా సంస్కృతి కోసం ఉద్యమించాలి

- మమ్మీ డాడీ సంస్కృతి అసలే వద్దు
- అచ్చ తెలుగు పదాలైన అమ్మా నాన్నలే ముద్దు
- తెలుగు భాష మన మాతృభాష అని తలెత్తుకొని మాట్లాడాలి
- గిడుగు వర్ధంతి సభలో పలువురు వక్తలు





తొర్రూర్/హైదరాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 24: గిడుగు రామ్మూర్తి పంతులు వర్ధంతి వేడుకలు వారి వారసురాలైన గిడుగు రామమూర్తి ఫౌండేషన్ అధ్యక్షురాలైన గిడుగు క్రాంతి కృష్ణ ఆధ్వర్యంలో ప్రముఖ కవి కళా రత్న డాక్టర్ బిక్కి కృష్ణ అధ్యక్షతన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఇన్కమ్ టాక్స్ కమిషనర్ జీవన్ లాల్ లవాడియా ఐఆర్ఎస్, ముఖ్య అతిథిగా విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి, జస్టిస్ చంద్రయ్య మానవ హక్కుల కమిషన్ తెలంగాణ, ప్రత్యేక అతిథిగా ప్రసిద్ధ విద్యావేత్త, టీవీ సినీ దర్శకుడు, జె ఎన్ ఎఫ్ ఏ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కోమటిరెడ్డి మహిపాల్ రెడ్డి, గౌరవ అతిథిగా శత చిత్ర నిర్మాత, మినీ మూవీ మొగల్ తుమ్మలపల్లి రామ సత్యనారాయణ ఆత్మీయ అతిథులుగా ప్రముఖ కవి విమల సాహితీ సమితి అధ్యక్షులు డాక్టర్ జెల్ది విద్యాధర్ ఐఆర్ ఎస్, సుప్రసిద్ధ కవి సాహితీ వెత్త, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ నాలేశ్వరం శంకరం హాజరై గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం సభ అధ్యక్షత వహించిన కళా రత్న డాక్టర్ బిక్కి కృష్ణ సభా కార్యక్రమాన్ని మిగతా2లో

# తెలుగు భాషా పరిరక్షణ కోసం ఉద్యమించాలి

**(మొదటిపేజీ తరువాయి)**

**ప్రారంభించారు. గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం, వివిధ రచయిత్రులు, రచయితలు రాసిన పుస్తకాల ఆవిష్కరణలు, కవితా పఠనం చేసిన కవులు కవయిత్రులకు గిడుగు జీవన సాఫల్య జాతీయ పురస్కారాల ప్రధానోత్సవం ఈ కార్యక్రమానికి విచ్చేసిన వక్తల చేతుల మీదుగా జరిగాయి.** ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన వక్తలు సంయుక్తంగా మాట్లాడుతూ భాష అనేది మానవ సంస్కృతిలో ఒక భాగమని, మన తెలుగు భాష అమృతం లాంటిదని అన్నారు. అంతేకాకుండా ఏ భాష అయినా తక్కువని కాదు, భావానికి రూపం ఇస్తే భాష అవుతుంది, రసవత్తరంగా మాట్లాడితే గానం అవుతుందన్నారు , ఏ సంస్కృతి, ఏ సంస్కృతికైనా గొప్పది కాదు తక్కువది కాదు, మనల్ని మనం చేసుకునే దానికంటే ఎదుటివారిని డెవలప్ చేస్తేనే భాష అన్నారు. భాషకు మనిషికి అవినాభావ సంబంధం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమం కావచ్చు, దళిత ఉద్యమం కావచ్చు మరి ఏదైనా ఉద్యమం కావచ్చు, ఏ ఉద్యమమైన ఉవ్వెతున ఉద్యమించాలంటే తెలుగు భాషతోనే సాధ్యమవుతుందని తెలుగు భాష ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. అనంతరం ప్రముఖ కవయిత్రి ప్రభుత్వ ఉద్యోగి మామిడాల శైలజ వ్రాసిన ' అంతర్లీనం' కవిత్వ పుస్తకాన్ని, కథ రచయిత్రి నామని సుజనా దేవి వ్రాసిన ఆకాశమంత కథల సంపుటి పుస్తకాన్ని, వడ్డే సుధాకర్ రాసిన చెమట చుక్క కవిత సంపుటిని, సింగిరెడ్డి రాజిరెడ్డి రాసిన రైతు కావ్యం పుస్తకం తో పాటు మరి కొంతమంది రాసిన కవితా సంపుటి పుస్తకాలను వక్తలు ఆవిష్కరించారు . అనంతరం వివిధ రంగాలలో సేవలందించిన వారికి, కవి సమ్మేళనంలో తమ ప్రతిభ పాటవాన్ని ప్రదర్శించిన కవులకు, నవలలు, రైతు కావ్యం గేయ కావ్యం, వచనా కవిత్వం,కావ్యాలు రాసిన రచయితలకు, విమర్శకులకు, గానామృతంతో ఓలలాడించిన గాయకులకు స్వర్గీయ గిడుగు జీవన సాఫల్య పురస్కారాలను అందించి సన్మానించారు. ఈ పురస్కారాలు అందుకున్న వారిలో డాక్టర్ కోగంటి ఉషారాణి, కోమటిరెడ్డి మహిపాల్ రెడ్డి, అంబటి లింగకృష్ణారెడ్డి, వేము వందనం, కదిరి నరసింహులు, బి లక్ష్మీనారాయణ, ఆచార్య మూలే విజయలక్ష్మి, డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ పి వి ఉమాదేవి, ద్వి భాష్యం రాజేశ్వరరావు, మామిడాల శైలజ, జన్ను లక్ష్మి, సింగిరెడ్డి రాజిరెడ్డి, వడ్డే సుధాకర్, కోగంటి నరసింహారావు, రామకృష్ణ చంద్రమౌళి, దారా ఆనంతోజు కృష్ణమోహన్, నామని సుజనా దేవి, లేడాల్ల రాజేశ్వరరావు, రోహిణి వంజారి, కళా సాహిత్య సేవ రంగాలకు సంబంధించిన కొనతం నాగేశ్వర్ రావు, కోగంటి శాంతశ్రీ, మున్నంగి నాగిరెడ్డి, వి రాజేశ్వరి, శ్రీ పెరి , చందు ఆంజనేయులు, పులిజాల ప్రకాష్, మేఘన శివాని గోగు. బి రామకృష్ణారెడ్డి, పోతరాజు యశ్వంత్, కవి గాయకులు అభినవ జేసుదాస్ వేమూరి భరత్, కవయిత్రి గాయకురాలు, యాంకర్ పద్మశ్రీ, గాయకురాలు నోరి వెంకట కళ్యాణి, సంకె పెల్లి శ్రీనివాస్ రెడ్డి, నాల్లం శ్రీనివాస్, ఏ అరుణకుమారి, జే వి కుమార్, జీకే నారాయణ, తుమ్మ జనార్ధన్, సుజాత గౌడ్, కె లలిత, సుతారపు వెంకట్ నారాయణ, దైవాదినం, బొట్లగుంట కోటయ్య కౌండిన్య తిలక్, పి విశాలాక్షి, డాక్టర్ అరుణ కోదాటి, కోల్ల కృష్ణ మాధవి, రఘువీర్ ప్రతాప్, పరిమన వంశీకృష్ణ , ఐ చిదానందం, అబ్దుల్ రషీద్ తదితరులు గిడుగు జీవన సాఫల్య జాతీయ పురస్కారాలు అందుకున్న వారిలో ఉన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కవి సమ్మేళన అతిథులుగా హైకోర్టు సూపరింటెండెంట్ అంజనీ దేవి, సాహితీ వేత్త, డాక్టర్ భారతి, సంఘ సేవకులు పొట్లూరి జగదీష్, కవి సరికొండ నరసింహారాజు, కవి సాహితీ సేవకులు వైరాగ్యం ప్రభాకర్, సినీ నటుడు నిర్మాత పాతూరి మల్లేష్ గౌడ్‌లు ఉన్నారు.

గిడుగు జీవన సాఫల్య జాతీయ పురస్కారం రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన కవి మహానగరంలో న్యూస్ రిపోర్టర్ నాల్లం శ్రీనివాస్ గిడుగు రామ్మూర్తి ఫౌండేషన్ అధ్యక్షుడు గిడుగు కాంతి కృష్ణ, ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి వర్ధంతి వేడుకలు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సందర్భంగా కవితా రంగంలో, మీడియా రంగంలో సేవలందిస్తున్న సేవలను గుర్తించి, ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న గిడుగు రామ్మూర్తి పంతులు సంఘసంస్కర్త పేరు మీద ఏర్పాటు చేసిన గిడుగు జీవన సాఫల్య జాతీయ పురస్కారం అందించినందుకు కళా రత్న డాక్టర్ బిక్కి కృష్ణ కార్యక్రమ నిర్వహణ పెద్దలకు అతిథులకు కవి మహానగరంలో న్యూస్ రిపోర్టర్ నాల్లం శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు..

# మళ్లీ టెట్ పరీక్ష నిర్వహించాలి..



**● తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ధర్మారం పవన్ కుమార్**

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 24:** మెగా డీఎస్సీకి ముందు ప్రభుత్వం టెట్ పరీక్ష నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ధర్మారపు పవన్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు . ఈరోజు తొర్రూరులోని స్థానిక విశ్రాంతి భవన్ లో టెట్ అభ్యర్డులు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సెప్టెంబర్ లో నిర్వహించిన టెట్ పరీక్ష లో 84%మంది అంటే దాదాపుగా 3లక్షల మంది అభ్యర్థులు టెట్ లో అర్హత సాధించలేకపోయారని అన్నారు . కారణం ఏదైనా టెట్ పరీక్ష కి కేవలం 45 రోజులు మాత్రమే తక్కువ సమయం ఇవ్వడం వలన అర్హత సాధించలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు, విద్యాశాఖ నిబంధనల ప్రకారం సంవత్సరానికి 2 సార్లు టెట్ పరీక్ష నిర్వహించాలి, గతంలో టెట్ పరీక్ష నిర్వహించి 6 నెలలు కావొస్తుంది, కావున 3లక్షల మంది టెట్ అభ్యర్థుల జీవితాలను వారి భవిషత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మరోసారి టెట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని ,లేని పక్షంలో 3లక్షల మంది టెట్ అభ్యర్థులతో తొర్రూరులో ఆమరణ నిరాహార దీక్ష చేసేందుకు సిద్ధంగా ఉన్నామని దీనికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు, ప్రభుత్వాలు వారి రాజకీయ స్వార్ధ ప్రయోజనాలకోసం ఎన్నికల కోసం హడావుడిగా %ఙూజ% అంటూ అభ్యర్థులను గందరగోలానికి గురిచేస్తున్నారని మార్పు కోరే ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకోవడం కాదు నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యకమంలో టెట్ అభ్యర్థులు బలుగుల ఉపేందర్, తండ సురేష్,యుగేందర్ రెడ్డి,శ్రీనివాస్, వెంకన్న, మహేందర్, రాంబాబు, అంబేద్కర్ యువజన సంఘం తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు మంద గణేష్, డివిజన్ కార్యదర్శి గూడెల్లి మధు, తదితరులు పాల్గొన్నారు.




## పర్యవేక్షణలోపమే వారికి శాపం

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ జనవరి 24:**

క్షేత్రస్థాయిలో విద్యార్థి, విద్యార్థినీలు విద్యా రంగంలో ముందుకు పోవాలని దృఢ సంకల్పంతో ప్రభుత్వాలు కృషి చేస్తున్నప్పటికీ అందుకు భిన్నంగా అచ్చంపేట నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలలో విద్యార్థులకు విద్యాబోధన దూరమవుతున్న సంబంధిత ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం ఉందని చెప్పవచ్చు....? అచ్చంపేట మండల పరిధిలోని ఘన్పూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఇరుకు గదుల్లో 1వ. నుండి 5వ. తరగతి వరకు ఒకే చోట కూర్చోబెట్టి విద్యాబోధన నేర్పించడం జరుగుతుంది. ఈ పాఠశాలలో 1వ. తరగతి నుండి 5వ. తరగతి వరకు మొత్తం విద్యార్థి, విద్యార్థినీలు 30 మంది ఉన్నారు. 1లో 9 మంది, 2లో ఐదు మంది, 3లో 14 మంది 4లో ఇద్దరూ, 5లో ఒకరు చొప్పున విద్యార్థులు ఉన్నారని ఉపాధ్యాయుడు ప్రశాంత్ తెలిపారు. గత రెండేళ్ల నుండి అన్ని తరగతులకు ఒక ఉపాధ్యాయుడు విద్యను అభ్యసించడం ఇబ్బందిగా ఉన్నప్పటికీ తప్పని పరిస్థితులు నెట్టుకు రావడం జరుగుతుందని ఉపాధ్యాయుడు బుధవారం ఫోకస్ న్యూస్ తో వాపోయాడు. డిప్యూటేషన్ పై ఇంకో ఉపాధ్యాయురాలు కొనసాగుతుందన్నారు. ప్రస్తుతం 26 జనవరి సందర్భంగా ఐనుల్ స్కూల్లో ట్రైనింగ్ కోసం వెళ్లడం జరిగిందన్నారు. మన్నె వారి పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో చెప్పా పెట్టకుండా విధులకు డుమ్మా కొట్టడం పై సంబంధిత అధికారుల పర్యవేక్షణ ఏ విధంగా ఉందో దీన్ని బట్టి అర్థమవుతుందని చెప్పవచ్చు.....? మన్నె వారి పల్లి పాఠశాలలో 15 మంది విద్యార్థులకు ముగ్గురు చొప్పున ఉండడం, అదే ఘనపూర్ గ్రామంలో ఉన్న పాఠశాలకు 30 మందికి ఒకే ఉపాధ్యాయుడు కొనసాగడం పైన సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపమా... లేక వారి నిర్లక్ష్యమా... అని పలువురు ఆరోపిస్తున్నారు. క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడడం పట్ల మారుమూల గ్రామాలలో విద్యార్థులకు విద్య దూరం అవుతుందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. స్థానికంగా ఉండవలసిన ఉపాధ్యాయులు పట్టణ ప్రాంతాలకు పరిమితమై చుట్టపు చూపుగా బడులకు వెళ్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత జిల్లా విద్య శాఖ అధికారులు మారుమూల గ్రామాల్లో ఉన్న పాఠశాలలపై క్షేత్రస్థాయిలో దృష్టి సారించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే విధంగా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి స్వాధీనం

**నెల్లికుదురు(నేటి ఫోకస్ న్యూస్)జనవరి 24:** మండల కేంద్రంలోని బంజారా స్టేజి సమీపంలో తొర్రూర్ ఎక్సైజ్ పోలీసులు సోదాలు నిర్వహిస్తున్న క్రమంలో స్విఫ్ట్ డిజైర్ కారు అధిక వేగంతో వెళ్లడంతో అనుమానం వచ్చి కారును చేజింగ్ చేసుకుంటూ వెళ్లగా ఆ కారు పల్టీలు కొట్టిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళ్ళగా తొర్రూర్ ఎక్సైజ్ స్పెషల్ స్టార్ట్ పోలీసులు వరంగల్ ఎక్స్చేంజ్ అసిస్టెంట్ కమిషనర్ నాగేంద్ర రావు సమక్షంలో విలేకర్ల సమావేశంలో వారిచ్చిన కథనం మేరకు బోల్తా కొట్టిన కారును తనిఖీ చేయగా 40 లక్షల విలువ చేసే 200 కిలోల గంజాయిని పట్టుకున్నట్లు, దీని యజమానిగా కుంచాల జయచంద్రగా గుర్తించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని రంపచోడవరం నుండి వస్తున్న క్రమంలో ఈ గంజాయి పట్టుబడినట్లు తెలిపారు. ఈ కారును బాటసారుల సహాయంతో తొర్రూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ తరలించినట్లు తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన ప్రోత్సహించిన ఎంతటి వారికైనా శిక్ష తప్పదని అన్నారు. ఈ గంజాయిని పట్టుకున్న వారిలో మహాభారత్ పోలీస్ ఎక్స్చేంజ్ అధికారులు, ఎక్సైజ్ అధికారులు శ్రీనివాసరెడ్డి ఏఈఎస్సై కృష్ణ, సీఐ డీటీఎఫ్ భాస్కర్ రావు, పి అండ్ ఎస్సై తొర్రూర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే విలువలు పెరుగుతాయి




**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 24:** సమాజంలో గౌరవం పొందాలన్న, వ్యక్తిత్వ వికాసం వికసించాలన్న విద్యతోటే సాధ్యమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ తెలిపారు.

బుధవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో ప్రపంచ బాలికల దినోత్సవం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థుల పరీక్షా ఫలితాల శాతాన్ని పెంపొందించుటకై జిల్లావ్యాప్త ప్రేరణ కార్యక్రమాన్ని, సంబంధిత కరపత్రాలు పోస్టర్లు బ్యానర్లు ఆవిష్కరించి ప్రారంభించారు. జ్యోతిప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. చిన్నారులు చేసిన నృత్యం ఆకట్టుకుంది. తెలంగాణ సాంస్కృతి సారథి కళాకారులు ఆలపించిన గీతాలు విద్యార్థులను ఆలోచింపచేసాయి. అనంతరం సభను ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... విద్యార్థులు విద్యనభ్యసించడం ద్వారానే వ్యక్తిత్వం వికసిస్తుందని, ఉన్నతంగా రాణించగలుగుతారన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం నానాటికి పెరుగుతున్న దశలో విద్యార్థులు కూడా సాంకేతిక విద్యలో రాణిస్తూ ఉన్నతంగా ఎదగాలన్నారు ఈ పోటీ ప్రపంచంలో విద్యతోనే ఏదైనా సాధించవచ్చునన్నారు. ఆత్మవిశ్వాసం తో ముందడుగు వేయాలని, క్రమశిక్షణ పట్టుదల తోడైతే విజయం సాధించగలమన్న ఆత్మ ధైర్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. బాల్య వివాహాలు కూడా అంతరించిపోతాయని మహిళలందరూ వ్యక్తిత్వ వికాసంతో విలసిల్లుతూ సమాజంలో వెలుగొందుతారన్నారు. ఒక మహిళ విద్యావంతురాలు అయితే ఆ కుటుంబం అంతా ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని గ్రహించాలన్నారు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి అశోక్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించే ఉచిత ప్రేరణ సదస్సులలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల పరీక్ష ఫలితాలను పెంపొందించుట కొరకు పరీక్షల్లో విజయం సాధించాలంటే అనే అంశంపై ఉచితంగా ప్రేరణ సదస్సులు సైకాలజిస్ట్ సంఘం సహకారంతో నిర్వహించనున్నామని, విద్యార్థులు, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సద్వినియోగపరచుకోవాలని, వివరాలకు ఫోన్ నెంబర్ 9989310141 లలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రమాదేవి డిప్యూటీ సీఈఓ నర్మద, సిడిపిఓ శిరీష సఖి సెంటర్ నిర్వాహకురాలు శ్రావణి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ డేవిడ్.వి.ఏలియా,జి సి డి ఓ విజయ్ కుమారి, డిఎంహెచ్వో డాక్టర్ అంబరీష తదితరులు విద్యార్థిని విద్యార్థులు తెలంగాణ సాంస్కృతి సారధి కళాకారులు తదితరులు పాల్గొన్నారు...

## అచ్చంపేట నియోజకవర్గానికి స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం మంజూరు

● అచ్చంపేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ



**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ జనవరి 24** అచ్చంపేటకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ మంజూరు ద్వారా విద్యార్థులు,నిరుద్యోగులకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించే విధంగా ఈ యొక్క సెంటర్ పనిచేస్తుంది. కావున అచ్చంపేటకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం మంజూరు చేసిన గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి కి మరియు రోడ్డు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్స్ చిక్కుడు వంశీకృష్ణ 25 కోట్లతో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ అచ్చంపేట పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ స్టేడియం వెనుక లేదా స్థానిక ఎన్టీఆర్ స్టేడియం పక్కల స్థల%శీ% పరిశీలన చేసిన ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాక్ ఆధ్వర్యంలో నిర్వహించే స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను అచ్చంపేట మరియు నల్గొండ నియోజకవర్గాలకు కేటాయించడం జరిగింది. అచ్చంపేట కు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ మంజూరు చేయడం పట్ల నల్లమల ప్రాంతంలో ఉన్నటువంటి నిరుద్యోగులు విద్యార్థులకు మెరుగైన శిక్షణ అందించి వారిని వివిధ రంగాల్లో ఉద్యోగాలు కల్పించే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు... ఈ యొక్క స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ 25 కోట్లతో అచ్చంపేటలోని స్థానిక ఎన్టీఆర్ స్టేడియం పక్కన నిర్మించడం జరుగుతుంది దీనికి అనువైన స్థలాన్ని స్థానిక ఆర్డిఓ పంచాయతీ రాజ్ ఆర్ అండ్ బి శాఖ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించడం జరిగింది.. అచ్చంపేటకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ మంజూరు కావడం ఈ ప్రాంతంలో ఉన్నటువంటి విద్యార్థులకు నిరుద్యోగులకు ఎంతో ఉపయోగ నియోజకవర్గ ప్రజలు అసంవ్యక్తం చేస్తున్నారు అచ్చంపేటకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ మంజూరు చేయడం వలన గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి కి అదేవిధంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి అచ్చంపేట నియోజకవర్గం ప్రజలు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాము త్వరలో ఈ యొక్క స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభం చేయడం జరుగుతుంది.

# డ్రైవర్లు అంకిత భావంతో పనిచేయాలి

● ఘనంగా డ్రైవర్స్ డే

● డిపో మేనేజర్ మురళి దుర్గ ప్రసాద్



**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 24 :** అచ్చంపేట ఆర్టీసీ డిపో పరిధిలో ఉన్న డ్రైవర్లు అంకితభావంతో పని చేసినప్పుడే ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేర్చుతారని ఆర్టీసీ డిపో మేనేజర్ మురళి దుర్గ ప్రసాద్ అన్నారు. బుధవారం డ్రైవర్స్ డే సందర్భంగా పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో డ్రైవర్లకు విద్యార్థులచే పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు క్రమశిక్షణతో పని చేసినప్పుడే ప్రయాణికులను గమ్యానికి సురక్షితంగా చేరుకుంటారని తెలిపారు. మద్యానికి డ్రైవర్లు దూరంగా ఉండాలని సూచించారు. ఆర్టీసీ బలోపేతానికి డ్రైవర్ల పాత్ర ఎనలేనిదని ఆయన డ్రైవర్లను కొనియాడారు .ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిపో కంట్రోలర్ రాత్లావత్ అమృనాయక్, జంగి రెడ్డి, స్వామి, నాగయ్య, లింగస్వామి, పిటి కుమార్, ప్రసాద్, ఎస్ ఎన్ గౌడ్, రత్నమ్మ ,తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ చెక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 24:** కదరా మండలం జ్యోతి నాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలోని ఉన్నటువంటి రాయల గండి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయాన్ని సందర్శించి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తదానంతరం అక్కడ ఉన్నటువంటి సమస్యలు అడిగి తెలుసుకుని మార్చి నెల14 నా జరగనున్న శ్రీ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతర సమయం వరకు ఉన్నటువంటి సమస్యలన్నీటిని పరిష్కరించాలని పై అధికారులతో మాట్లాడి వారికి ఆదేశాలు జారీ చేయడం జరిగినది.

## పురపాలక సంఘ కార్యాలయంలో కౌన్సిల్ సాధారణ సమావేశం

● మొదటిసారిగా పాల్గొన్న శాసనసభ్యులు



**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ జనవరి 24 :** మిర్యాలగూడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశ మీటింగ్ లో నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డిని సన్మానించడం జరిగింది. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రతి ఒక్కరం పార్టీలకు అతీతంగా కలిసి కట్టుగా పనిచేయాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో పట్టణంలో మంచి నీటి సమస్య మరియు ఇతర ఏ సమస్యలు రాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, గౌరవ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఆర్డీవో చెన్నయ్య మరియు గౌరవ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు పాల్గొన్నారు.

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడికి సన్మానం



**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ జనవరి 24 :** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జిల సభా సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులుగా నూకల వేణుగోపాల్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా యస్.కె సికిందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు ఆపద సమయంలో తగిన సహాయం చేస్తూ మా లాంటి వారి అందరికీ ఆదర్శప్రాయంగా ఉంటూ మమ్మల్ని వెన్నుతటి ప్రోత్సహిస్తూ ముందుకు నడిపిస్తున్న మా నూకల వేణుగోపాల్ రెడ్డి అన్న అడుగుజాడల్లో మేము నడుస్తామని సగర్వంగా చెప్పడం జరిగింది.

# ఆధ్యాత్మిక జీవనంలో సుఖశాంతులు

## ● తిరుమల తిరుపతి ఆధ్యాత్మిక రథ బోధకుడు శ్రీ మాధవన్

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ జనవరి 24:** ఆధ్యాత్మిక చింతన లోన సుఖ సంసార జీవితం ఉంటుందని తిరుమల తిరుపతి దేవస్థాన సంచారరత సాధకులు మాధవన్ తెలిపారు. పదర మండల కేంద్రంలోని బుధవారం గణపతి హనుమాన్ శ్రీరామ యజ్ఞలను పూర్తి చేసి మున్ననూరు గ్రామం మీదుగా వెళుతూ.... లింగమయ్య స్వామి గుడి వద్ద భక్తులకు కోరిక మేరకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు శంభు వెంకటరమణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ మాధవన్ మాట్లాడుతూ.... భగవంతుని కృప సాధించాలంటే ఎక్కడో హిమాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేదని సంసార జీవితం గడుపుకుంటూనే తోటి వారికి సహాయపడుతూ దైవచింతనలు భక్తి మార్గంలో గడిచిన వారికి ఈతి బాధలు ఉండవన్నారు. ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉంటారని మాధవన్ సెలవిచ్చారు. ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థాన సంచార ఆధ్యాత్మిక కార్యక్రమ నుండి సెలూపై వచ్చానన్నారు. గ్రామాల్లో కోరిన వారికి



యజ్ఞ యాగాలు చేస్తానని తెలిపారు. పూర్వకాలంలో యజ్ఞ యాగాదులతో నెలకు 3 వర్షాలు కురిపించేవారని ఆ ప్రజలంతు సుఖ సంతోషాలతో ఉండేవారని తెలిపారు. యజ్ఞంలో వాడే హెూమం పొడి, సమ్మేదాలు అనగా కర్రలు, మేడి, రావి, జువ్వి, తులసి, ఉత్తరేణి, మర్రి, ఆవు నెయ్యి, ఔషధ సమిధుల అంటే కర్రల, పొగ వల్ల కాలుష్య నివారణ జరిగి వర్షాలు సకాలంలో కురిసేవన్నారు. ఆవు నెయ్యి వల్ల ఆక్సిజన్ ఎక్కువ ఉత్పత్తి తయారై కరణ వంటి రోగాలు రాకుండా ఉండేవని, కర్పూరం వాసనకు సూక్ష్మ క్రిములు చనిపోయేవని మాధవన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు రీజనల్ చైర్మన్ జూలూరు సత్యనారాయణ పాల్గొన్నారు.



# బంజారా యాడి

ఊరి సంగతులు ఏరుక లేదు
రాజకీయం అసలే తెలియదు
అడవి తల్లిని నమ్ముకొని
బ్రతుకీడుస్తున్న బంజారా యాడీ!

కొండ కోనల్లో వాగు వంకల్లో
చెలిమే నీళ్లు తాగి
ఆకలితో అలమటిస్తూ
ముళ్ల కంపలు గుచ్చి
శరీరంపై గాయాలై
పొట్ట కోసం మైలదూరం నడిచి
కట్టెలు అమ్ముకొనే
బంజారా తల్లి కష్టం ఎవరికి
కనబడదమ్మా!

బ్రతుకు లేక తాండలు వదిలి
పిల్లలను,ముసలవ్వలను వదిలి
పట్టణాలకు పరుగులు పెట్టి
మూసి నది పక్కన
మరుగు దొడ్ల కాడ
గుడిసెల్లోజి
దుర్గంధాన్ని భరిస్తూ
పెంట కుప్పల్లో ఉంటూ
నగరాలల్లో నలిగి పోతున్న
బంజారాల బ్రతుకులకి భరోసా
ఎవరు?

నగరాలలో పాచిక పనులు చేస్తూ
మిగిలిన మెతుకులు తింటూ
అంతస్తుల మీద
ఇటుక, ఇసుక, మోసి మోసి
మెడల నరాలు, మోకాళ్ళు అరిగి
నొప్పి భరించలేక దవాఖానకి
డబ్బులు లేక
బంగళాల కింద నలిగి పోతున్న
భద్రం లేని జీవితం నీది తల్లీ!

డ్యాముల్లు ఎక్కడున్న , కాలువలు
తవ్వాలన్న
తట్ట,పార మట్టి ఎత్తకుండా నీ
చెమట చుక్కలు లేకుండా పూర్తి
కదమ్మా!

ఫుట్ పాత్పై మూడు రాళ్ళతో
రోడ్డు దారి పొంటి
మంటల్లో కాలి పోతు
జొన్న రొట్టెలు చేస్తూ
కుటుంబ భారన్ని భరిస్తు
నీ కడుపును మాడుస్తూ
జనం ఆకలి తీర్చే నీ చేతులకి
దండాలు

వ్యవసాయం పనులు భర్తతో
సమానం చేస్తూ
బరువులను మోస్తూ
కుటుంబ పరువులను
కాపాడుతున్న నిన్ను కాపాడే
నాధుడు ఇంకా పుట్టలేదమ్మా!

రోజు రోజుకి పేట్రేగిపోతున్న
మాన భంగాలు
నడి రోడ్డుపై అత్యాచారాలు
యాసిడ్ దాడులతో
నిండు ప్రాణాలు బలి అవుతుంటే
భారత మాతనే మానం తీసే
నరహంతకులు రాజ్యమేలుతుంటే
ఉన్న వాడికి చట్టాలు చుట్టాలై
పోతుంటే
నీకు రక్షణ ఏది తల్లీ!
ఈ లోకంలో
అంతర్జాతీయ బాలిక దినోత్సవం
సందర్భంగా ఓ బాటసారి
ఆవేదన...



## నేడు వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాల వేలం పాట

**- ఎక్సైజ్ సీఐ కృష్ణయ్య**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ జనవరి 24: నేడు అచ్చంపేట పట్టణంలోని ఎక్సైజ్ స్టేషన్ నందు వివిధ కేసుల్లో పట్టుబడిన 11 వాహనాల ను వేలం పాట నిర్వహించడం జరుగుతుందని ఎక్సైజ్ సీఐ కృష్ణయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి వేలంపాటలో పాల్గొని వారు ద్విచక్ర వాహనానికి రూ.5000, ఫోర్ వీలర్ కు రూ. 20000 డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు. ఈ వేలంపాటలో పాల్గొన్న వారికి ఎవరైతే వాహనాలు దక్కించుకోకుండా ఉండేవారికి తిరిగి మీ డబ్బులు వాపసు ఇవ్వబడుతుందని తెలిపారు.



# పండుగలు స్నేహభావానికి ప్రతీకలు

## ● పోచమ్మతల్లి పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే మెగా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి జనవరి 25:** ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని ఎనికితండా, దొంతితికుంట తండాలో బుధవారం నిర్వహించిన పోచమ్మ తల్లి ఉత్సవల్లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పండుగ సందర్భంగా గిరిజనులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పండగలు స్నేహభావానికి ప్రతీకలని స్నేహపూర్వకమైన వాతావరణంలో పండగలను జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే మానాజీపేట సర్పంచ్ సతీష్ సింగిల్ విండో డైరెక్టర్ సాయిచరణ్ రెడ్డి, నాయకులు వెంకట్రావు, వెంకటయ్య, శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి

## ● క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి జనవరి 25:** పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. బుధవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ను జడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, కలెక్టర్ తేజస్ నంధ్ లాల్ పవార్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధిలో పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ సిబ్బంది పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గట్టుమీద భాను ప్రసాద్, సయ్యద్ రషీద్, అజీమ్ బేగ్, వాహెద్, పరమేశ్వర్ రెడ్డి, లక్ష్మీకాంత్, విశ్వేశ్వర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, ఇబ్రహీం, బాలరాజు, రాఘవాచారి, సుజాత, రాజు, రాంబాబు, శ్రీశైలం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.